keratam.in www.digital.keratam.in
కెరటం
డిజిటల్ విప్లవం
శుక్రవారం 06, జనవరి 2022 పేజీలు 08

## జిల్లాలో నేడు

# ఎంపీ నామ పర్యటన



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు శుక్రవారం రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖా మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎమ్మెల్యేలు కందాల ఉపేందర్ రెడ్డి, సండ్ర వెంకట వీరయ్యతో కలిసి, ఖమ్మం జిల్లాలో విస్తృతంగా పర్యటించి, పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారని ఎంపీ క్యాంప్ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ సందర్భంగా నేలకొండపల్లి మండలం ఈశ్వర మాధారం- భగవత్ వీడు- మద్దివారిగూడెం రోడ్డుకు, రాజుపేట- పెరిక శింగారం కనెక్టింగ్ రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో నామ పాల్గొంటారు. అనంతరం దానవాయి గూడెం- పాపటపల్లి రోడ్డుకు శంకుస్థాపన తర్వాత ఖమ్మం 60 డివిజన్ రామన్న పేటలో జరిగే సభలో మంత్రులతో కలసినామ పాల్గొంటారు. మధ్యాహ్నం తర్వాత తల్లాడ- గంగదేవి పాడు రోడ్డుకు, కల్లూరు మండలం చెన్నూరు- రంగాపురం రోడ్డుకు, కుర్నవల్లి- ఉమ్మడి దేవరపల్లి రోడ్లకు శంకుస్థాపన కార్యక్రమాల్లో నామ పాల్గొంటారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఆత్మీయులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఎంపీ క్యాంప్ కార్యాలయం కోరింది.

## సీఎం కేసీఆర్ నేతృత్వంలో

# గ్రామాల సమగ్రాభివృద్ధి

### జాతీయ వర్క్‌షాప్‌లో జడ్పీచైర్మన్ లింగాల కమల్‌రాజు



**న్యూ ఢిల్లీ, కెరటం న్యూస్ ప్రతినిధి**

గత ఏడున్నర దశాబ్దాల స్వతంత్ర భారతదేశంలో ఏనాడూ కనీవినీ ఎరుగని రీతిలో తెలంగాణ పల్లెలు అన్ని విధాలుగా సమగ్రాభివృద్ధిని సాధించాయని ఖమ్మం జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు స్పష్టం చేశారు. బుధవారం నుండి రెండు రోజుల పాటు ఢిల్లీలో జరుగనున్న జాతీయ స్థాయి సమావేశానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి హోదాలో హాజరైన జడ్పీచైర్మన్ కమల్‌రాజు ఈ సందర్భంగా తొలి రోజు జరిగిన వర్క్‌షాప్‌లో తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణాభివృద్ధికి గాను అమలుచేస్తున్న అనేక బృహత్తర పథకాలను గురించి సవివరంగా చర్చించారు. ప్రధానంగా సీఎం కేసీఆర్ హయాంలో గ్రామాలు ఏ విధంగా ప్రత్యేకతను సంతరించుకున్నాయో వివరించారు. పల్లెలే దేశాభివృద్ధికి పట్టుకొమ్మని మహాత్ముడు చెప్పిన సూక్తికి అనుగుణంగా సీఎం కేసీఆర్ తెలంగాణలో సంక్షేమ పాలన అందిస్తున్నారని కమల్‌రాజు వివరించారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి...దేశ రాజధాని ఢిల్లీలో బుధవారం నుండి రెండు రోజుల పాటు కేంద్ర ప్రభుత్వ పంచాయితీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో జిల్లాల మరియు గ్రామీణాభివృద్ధి పై నేషనల్ వర్క్ షాప్‌కు ఖమ్మం జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు హాజరయ్యారు. పలువురు ప్రతినిధులు హాజరైన ఈ సమావేశం గురువారం ఢిల్లీలోని డా. అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో ప్రారంభమైంది. ఈ వర్క్ షాప్ లో కేంద్ర పంచాయితీ రాజ్ శాఖ మంత్రి కపిల్ మోరేశ్వర్ పాటిల్, సెక్రటరీ సునీల్ కుమార్ జాయింట్ సెక్రటరీ ఆలోక్ ప్రేమ్ నాగర్, తదితరులు పాల్గొన్నారు ఈ వర్క్ షాప్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రతినిధి గా ఖమ్మం జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు పాల్గొన్నారు ముందుగా మొదటి రోజు వర్క్ షాప్ లో రిజిస్ట్రేషన్ చేయించుకున్న అనంతరం జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన గ్రామీణాభివృద్ధి కోసం చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు అలానే కేంద్ర మంత్రి కపిల్ మోరేశ్వర్ పాటిల్‌తో ప్రత్యేకంగా మాట్లాడి తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణాభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు గ్రామాల అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని తద్వారా గ్రామాల అభివృద్ధి శరవేగంగా జరుగుతున్నట్లు ఆయన కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.





## హలో జర్నలిస్ట్..

# చలో హైదరాబాద్

### రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్లను ఆవిష్కరించిన మంత్రి పువ్వాడ



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) రాష్ట్ర ద్వితీయ మహాసభల వాల్ పోస్టర్లను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తన క్యాంపు కార్యాలయంలో గురువారం ఆవిష్కరించారు. ఈ నెల 8న టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) ద్వితీయ రాష్ట్ర మహాసభలు అదేవిధంగా జనవరి 9, 10న ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ పదవ ప్లీనరీ హైదరాబాద్ లోని పటాన్ చెరువు జీఎంఆర్ కన్వెన్షన్ లో జరగ నున్నాయి. రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయాలని ఆకాంక్షిస్తూ రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి అజయ్ కుమార్ మాట్లాడుతూ మన రాష్ట్రం.. మన యూనియన్ పేరుతో జరుగుతున్న రాష్ట్ర ద్వితీయ మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆది నారాయణ మాట్లాడుతూ జనవరి 8న హైదరాబాదులోని పటాన్ చెరువు జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ లో ప్రారంభం కానున్న రాష్ట్ర మహాసభలకు జర్నలిస్టులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఇదే మహాసభలో మరో రెండు రోజులు జనవరి 9, 10న రాష్ట్ర నాయకత్వానికి సంబంధించిన ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్(ఐజేయు) 10వ ప్లీనరీ జరగనుందని తెలిపారు. జనవరి 8న జరిగే రాష్ట్ర ద్వితీయ మహాసభలను విజయవంతం చేసేందుకు జిల్లా నలుమూలల నుంచి జర్నలిస్టులు భారీగా హైదరాబాద్ కు తరలిరావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఖమ్మంతో పాటు ఆయా డివిజన్లలో ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేయడం జరిగిందని, హైదరాబాద్ కు వచ్చే జర్నలిస్టులు తమ పేర్లను డివిజన్ల వారీగా నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధానకార్యదర్శి చిర్రా రవి, ఉపాధ్యక్షులు వెన్నబోయిన సాంబశివరావు, టీఎస్ చక్రవర్తి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షప్రధాన కార్యదర్శులు వి.రామకృష్ణ, శెట్టి రజినీకాంత్, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కోశాధికారి కొరకొప్పుల రాంబాబు, నగర కమిటీ ప్రధాన కార్యదర్శి అమరవరపు కోటేశ్వరావు, నగర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు యలమందల జగదీష్, కరీష అశోక్, కోశాధికారి శ్రీధర్, జిల్లా నాయకులు పిన్నెల్లి శ్రీనివాస్, కె.వి, షేక్ జానీపాషా, బిక్కీ గోపి, సాయి, మందుల ఉపేందర్, వెంకటరెడ్డి, కెమెరామెన్లు నాగరాజు, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టాదారు పాస్ పుస్తకం ఉన్న ప్రతి రైతుకు

# రైతు బంధు అందించాలి

**వైరా, కెరటం న్యూస్**

పట్టాదారు పాస్ పుస్తకాలు ఉన్న ప్రతి రైతుకు రైతు బంధు అందించాలి అని, వాతావరణ మార్పులు పరిగణనలోకి తీసుకుని ధాన్యం తేమశాతం సడలింపు చేసి కోనుగోలు వేగవంతం చేయాలని కోరుతూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో గురువారం ఆందోళన నిర్వహించి తహసీల్దార్ అరుణ కు వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ గత జూన్ నుంచి పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన రైతులకు రైతు బంధు జమ కావడం లేదు అని వైరా మండలం లో 294 మంది రైతులు నూతనంగా పాస్ పుస్తకాలు పొంది ఉన్నారని ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వేలాది మంది రైతులు నూతనంగా పాస్ పుస్తకాలు పొందిన రైతులకు రైతు బంధు అందించాలి అని డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం ఎనిమిది ఎకరాల విస్తీర్ణం వరకు రైతు బంధు రైతు బ్యాంక్ అకౌంట్లకు జమ చేసినట్లు ప్రకటించింది అని రైతులు బ్యాంకుల కు వెళ్ళి అడిగితే ఇంకా రాలేదు అని సమాధానం వస్తుంది అని అన్నారు, వాతావరణ మార్పులు పరిగణనలోకి తీసుకుని ధాన్యం కొనుగోలు తేమశాతం నిబంధనలో సడలింపు చేసి కోనుగోలు వేగవంతం చేయాలని లేకపోతే రైతులు నష్టపోయే పరిస్థితులు నెలకొన్నాయి అని, ఇరవై రోజుల ధాన్యం ఆరబెట్టిన తేమశాతం రావడం లేదని ఇతర వ్యవసాయ పనులు ధాన్యం ఆరబెట్టడం ఒత్తిడి తట్టుకోలేక రైతులు ప్రైవేట్ వ్యాపారులకు విక్రయం చేస్తు రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు అని ధాన్యం కొనుగోలు నిబంధనలో సడలింపు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు.

## అట్టహాసంగా ఆరంభమైన

# ఖమ్మం ప్రీమియర్ లీగ్




ఖమ్మం స్పోర్ట్స్, కెరటం న్యూస్

ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో బుధవారం ఖమ్మం ప్రీమియర్ లీగ్(కేపీఎల్) పోటీలను టీడీపీ పార్లమెంట్ కమిటీ అధ్యక్షులు కూరపాటి వెంకటేశ్వర్లు ప్రారంభించారు. వివిధ రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారుల సమక్షంలో కేపీఎల్ చైర్మన్ డా. కూరపాటి ప్రదీప్‌కుమార్ సమక్షంలో కేపీఎల్ పోటీలు అట్టహాసంగా ఆరంభమయ్యాయి. పోటీలను ప్రారంభించిన తెలుగుదేశం పార్లమెంటరీ అధ్యక్షులు కూరపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా క్రీడలకు గుమ్మంగా మారిందని జాతీయ అంతర్జాతీయ స్థాయి క్రికెట్ క్రీడాకారులను ఖమ్మం తీసుకొచ్చి చక్కటి ప్రమాణాలతో క్రికెట్ నిర్వహించడం ఆనందంగా ఉందని ఇలాంటి క్రీడలకు తమ వంతు కృషి ఎల్లవేళలా ఉంటుందని పేర్కొన్నారు ఖమ్మం జిల్లా క్రీడా అధికారి పరంధామ రెడ్డి గారు మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులు ఖమ్మం విచ్చేసి క్రీడల్లో పాల్గొనడం క్రీడలకు మరొక వరంగా పేర్కొన్నారు ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియం ఈ మధ్యనే ఫ్లడ్ లైట్ వెలుగులతో సర్వం సిద్ధమై ఉన్నదని భవిష్యత్తులో అంతర్జాతీయ ప్రమాణాలతో క్రికెట్ మ్యాచ్‌లు నిర్వహించడానికి సర్దార్ పటేల్ చేయడం అనవుగా ఉంటుందని పేర్కొన్నారు. ఖమ్మం ప్రీమియర్ లీగ్ అధ్యక్షులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ మాట్లాడుతూ ఖమ్మం లో ఈ నిర్వహించే ఈ పోటీల నందు నేపాల్, శ్రీలంక, బంగ్లాదేశ్, జమ్మూ అండ్ కాశ్మీర్, ఢిల్లీ, రాజస్థాన్ జట్లు పాల్గొంటున్నాయని ఐపిఎల్ వంటి టోర్నమెంట్ ఆడిన క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొన్నారని క్రీడాకారులకు చక్కటి వసతి భజన సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. క్రీడాకారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చక్కగా క్రీడలు నిర్వహించడానికి ఖమ్మం జిల్లా ఉమెన్ 20 20 అసోసియేషన్ కార్యదర్శి మహమ్మద్ మతిన్ వారి బృందంలో ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. అంతకుముందు జరిగిన కార్యక్రమంలో బుధవారం నిర్వహించే మ్యాచ్ యొక్క టాస్ ను వేసి కూరపాటి వెంకటేశ్వర్లు క్రీడలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం ఖమ్మం జిల్లా అధ్యక్షులు విజయబాబు, కార్యదర్శి సీతయ్య, తెలుగు యువత అధ్యక్షుడు బాలయ్య యువసేన అధ్యక్షులు నల్లమల రంజిత్, నాగేశ్వరరావు, రాజస్థాన్ మార్బుల్స్ బావార్చి కార్ ఇన్ అధినేత ఉమెన్ 20 20 కోఆర్డినేటర్ ఆర్యన్ సందీప్, మెన్ 20 20 క్రికెట్ నరేష్, అథ్లెటిక్స్ కోచ్ గౌస్ టేబుల్ టెన్నిస్ కోచ్ సాంబమూర్తి సీనియర్ క్రీడాకారులు వీరేష్ గౌడ్, వెంకట్, సలీం, ఈరోజు ఉదయం జరిగిన మ్యాచ్ లో నేపాల్ జట్టుపై తెలంగాణ జట్టు విజయం సాధించింది. తదుపరి జరిగిన ఢిల్లీ శ్రీలంక జరిగిన మ్యాచ్లో శ్రీలంక జట్టు విజయం సాధించింది శ్రీలంకకు చెందిన ఘర్షణ దేశ్రియ 15 పదవులకు ఏడు వికెట్లు తీసి విజయంలో కీలకపాత్ర వహించారు.

KPL
KHAMMAM PREMIER LEAGUE
Sponsored by






## రాష్ట్ర మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు

# అఫ్జల్ హసన్ శుభాకాంక్షలు



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

రాష్ట్ర ఎక్సైజ్, టూరిజం, క్రీడా, పురావస్తు శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు టీఎన్జీఓస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు అఫ్జల్ హసన్, ఎన్ఎస్ ఎయిర్‌లైన్స్ అధినేత డా.మహ్మద్ అలీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## రోడ్ల అభివృద్ధికి

# ఎంపి నామ కృషి

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

గురువారం శంకుస్థాపన జరుగుతున్న రోడ్లు మంజూరు కోసం ఎంపీ నామ నాగేశ్వరరావు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని ప్రత్యేకించి పలుమార్లు కలసి, విన్నవించి, లేఖలు అందజేయడం జరిగింది. ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా పలు విడతలుగా కేంద్ర మంత్రికి లేఖలు అందజేయడం జరిగింది. నామ కృషి ఫలితంగా ఈశ్వరమాధారం-భగవత్వీడు-మద్దివారి గూడెం రోడ్డు నిర్మాణానికి సిఆర్ఐఎఫ్ పథకం కింద రూ.15 కోట్లు మంజూరయ్యాయి. అలాగే వైరా నియోజకవర్గం పరిధిలోని కొణిజర్ల – చింతకాని 15.5 కి.మీ. రోడ్డు వెడల్పు, బలిపేతానికి రూ.20 కోట్లు మంజూరు చేయించడం జరిగింది. ఖమ్మం – అశ్వారావుపేట జాతీయ గ్రీన్ ఫీల్డ్ రహదారికి అంతర్భాగా నిర్మిస్తున్న ఖమ్మం– దేవరపల్లి జాతీయ రహదారిలో కల్లూరు మండలంలోని లింగాల గ్రామం వద్ద ఒక ఎగ్జిట్, వేంసూరు. మండలంలో మరొక ఎగ్జిట్ ఏర్పాటుకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసి, విన్నవించగా ఆయన అందుకు సానుకూలంగా స్పందించారు. అంతేకాకుండా ఈ జాతీయ రహదారి మార్గంలోని పినపాక, తల్లాడ, కల్లూరు, పెనుబల్లి, నత్తుపల్లి పట్టణాల పరిధిలో అంతర్గత రోడ్లను విస్తరించడంతో పాటు మురుగు నీటి కాల్వలనూ పూర్తిగా నిర్మించి, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు కూడా కేంద్ర మంత్రిని ఒప్పించారు. అంతేకాకుండ ఎర్రుపాలెం జమలాపురం – చంద్రుగొండ రోడ్డు వెడల్పుతో పాటు వెంకటగిరి – కూనుమంచి రోడ్, బోనకల్ – ఆళ్లపాడు – రాయన్నపేట– వంగవీడు రోడ్డు, ఎర్రుపాలెం మండల కేంద్రం, పల్లెగూడెం – మంగళగూడెం రోడ్ల వెడల్పు, అభివృద్ధికి ఎంపీ నామ పెద్ద ఎత్తున కేంద్ర మంత్రికి ప్రతిపాదించి, కృషి చేశారు. అశ్వారావుపేట నియోజకవర్గంలో 11 కి.మీ. మేర రూ.92.50 కోట్లతో అశ్వారావుపేట – బుర్గంపాడు రోడ్డు, తదితర రోడ్లకోసం నామ చేసిన విశేష కృషి ఫలించింది.

## సమిష్టి కృషితో

# కంటి వెలుగును సక్సెస్ చేద్దాం



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని సమిష్టి కృషితో విజయవంతం చేయాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ గారు నేడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ నెల 18వ తేదీ నుండి వంద రోజుల పాటు (పని దినాలు)రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టనున్న కంటి వెలుగు రెండవ విడత కార్యక్రమం పై కొత్తగూడెం క్లబ్ నందు కలెక్టర్ అనుదీప్ అధ్వర్యంలో మున్సిపల్ చైర్ పర్సన్లు, అదనపు కలెక్టర్, డీ ఎం %డ% హెచ్ ఓ, ఇతర శాఖల అధికారులతో కంటి వెలుగు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బందికి కంటి వెలుగు %ఖజుూజూ% తో కూడిన ట్యాబ్ లను పంపిణీ అందజేశారు. అనంతరం మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ గారు మాట్లాడుతూ: గౌరవ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు గారి ఆలోచన నుండి రూపుదిద్దుకున్న అద్భుత కార్యక్రమం కంటి వెలుగు అని కొనియాడారు. కంటి చూపు ఎంత ముఖ్యమో ప్రతి ఒక్కరికి తెలిసిందే అని, మానవతా దృక్పథంతో కూడిన ఈ కార్యక్రమాన్ని జిల్లాలో నూటికి నూరు శాతం విజయవంతం చేసేందుకు అంకిత భావంతో కృషి చేయాలని, ప్రజా ప్రతినిధులు, అధికారులందరిని భాగస్వాములు చేయాలన్నారు.మొదటి విడతలో నిర్వహించిన కంటి వెలుగు కార్యక్రమం సందర్భంగా గిన్నీస్ రికార్డులో నమోదయ్యే తరహాలో ప్రపంచంలోనే మరెక్కడా లేని విధంగా రాష్ట్రంలో కోటీ 54 లక్షల మందికి నేత్ర పరీక్షలు నిర్వహించి, 50 లక్షల మందికి కంటి అద్దాలు పంపిణీ చేయడం అరుదైన చరిత్ర సృష్టించిందని కొనియాడారు. 1 శాతం బఫర్ టీమ్ (అడ్వాన్స్ టీమ్) లు పెట్టుకోవాలన్నారు. బృందాలకు అవసరం అయ్యే ఏర్పాట్లు చేయాలనీ, మహిళా ఉద్యోగులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రతి ఒక్కరికీ స్క్రీనింగ్ పూర్తి చేసి గిన్నీస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో నమోదు అయ్యేలా అందరం కృషి చేద్దాం అనీ పిలుపునిచ్చారు. ప్రజా ప్రతినిధుల చురుకైన భాగస్వామ్యంతోనే కార్యక్రమం విజయవంతం కావడం సాధ్యమవుతుందని సీఎం కేసీఆర్ గారి ఉద్దేశ్యం కాబట్టి, అందరం కలిసి పని చేసి, కార్యక్రమాన్ని సక్సెస్ చేయాలని కోరారు. రెండవ విడత కంటి వెలుగు ను విజయవంతం చేసేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని జిల్లా కలెక్టర్ అనుదీప్ గారు వివరించారు. జిల్లా వ్యాప్తంగా 481 గ్రామాల్లో 48 టీమ్స్ ద్వారా 7.90లక్షల మందికి చికిత్స అందించనున్నమని, అందుకు తగు ఏర్పాట్లు చేశామని, సిబ్బందికి పూర్తి స్థాయిలో అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న కంటి వెలుగు కార్యక్రమం ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా క్షేత్ర స్థాయిలో స్వయంగా పర్యవేక్షించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ గారు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అనుదీప్ గారు, ఎమ్మెల్యేలు వనమా వెంకటేశ్వర రావు, హరిప్రియ నాయక్, డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, కొత్తగూడెం, ఇల్లందు మున్సిపల్ చైర్మన్లు కాపు సీతామాలక్ష్మీ, దమ్మలపాటి వెంకటేశ్వర్లు, శిరీష, రవి బాబు, అశోక్ చక్రవర్తి, మున్సిపల్, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.